www.aksharadarbar.com
సోమవారం 09, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :186 | పేజీలు : 05 | వెల : 05

చిరస్మరణీయులు కాళోజీ..

- హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య
- కాళోజీ అంటే.. ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం..
- కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి
- ఘనంగా ప్రజాకవి జయంతి వేడుకలు
- నక్కలగుట్టలోని విగ్రహం వద్ద ప్రముఖుల నివాళులు

02

సీఎంను కలిసిన ఆనంద్

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. — అక్షరదర్బార్, హైదరాబాద్

హ్యాట్సాఫ్

నయీంనగర్ బ్రిడ్జి కంప్లీట్!

- రూ.7.40 కోట్లతో హనుమకొండలో నయీంనగర్ వద్ద నాలాపై నిర్మాణం
- నిర్దేశిత గడువు 16 నెలలు.. కేవలం ఆరు నెలల్లోనే పూర్తి
- 25.50 మీటర్ల వెడల్పు, 32 మీటర్ల వెడల్పుతో వంతెన
- రూ.25 లక్షలతో బ్రిడ్జిపై వర్టికల్ గార్డెన్
- వంతెన మీదుగా రాకపోకలు షురూ... జనం హర్షం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక చొరవ

05



భూకబ్జా!

ములుగులో ఓ పార్టీ నేత నిర్వాకం

ములుగు మండల తాజా మాజీ ఎంపీపీ భర్త, బీఆర్ఎస్ నాయకుడిపై భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో పార్టీ అధికారంలో ఉండటం.. భార్య మండల పరిషత్ అధ్యక్షురాలిగా కొనసాగిన సమయంలో ఎంపీపీ భర్త దౌర్జన్యంగా పేదల భూములు ఆక్రమించినట్లు తెలుస్తోంది. అధికారులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారికి సమీపాన రూ.కోట్ల విలువ చేసే 32 గుంటల వ్యవసాయ భూమిని కబ్జా చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. 60 ఏండ్లపైబడి తాతలు, తండ్రుల నుంచి తాము ఆభూమిలో వ్యవసాయం చేసుకుంటున్నామని, అలాంటి భూమిని దర్జాగా ఆక్రమించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని దౌర్జన్యాన్ని ప్రశ్నిస్తే.. అప్పటి బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేల పేరు చెప్పి తమను భయభ్రాంతులకు గురిచేశాడని వాపోతున్నారు. తమ భూమిని కబ్జా చేసిన ఎంపీపీ భర్తపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని గతంలో అనేకమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితంలేదని పేర్కొంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున తమ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగిందన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని వేడుకుంటున్నారు. లేకపోతే తమ భూమిని ఆక్రమించిన ఎంపీపీ భర్తతోపాటు ఆయనకు సహకరించిన అధికారులపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- రూ.కోట్ల విలువ చేసే 32 గుంటలు ఆక్రమణ
- ఒక సర్వే నెంబర్ లో 7, మరోదాంట్లో 25 గుంటలు...
- జిల్లాకేంద్రంలో జాతీయ రహదారికి సమీపంలో దర్జాగా కబ్జా
- అధికారులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి దౌర్జన్యం
- గులాబీ లీడర్లు.. అప్పటి ఎమ్మెల్యేల పేరుచెప్పి బెదిరింపులు
- 2022 నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వేడుకోలు
- సదరు నాయకుడిపై మరికొన్ని భూకబ్జా ఆరోపణలు

బీఆర్ఎస్ పార్టీవి శవ రాజకీయాలు

- రైతుల పేరుతో బీఆర్ఎస్ రాజకీయం
- వరద బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ
- వర్షంలోనూ ఐటీ మినిస్టర్ సుడిగాలి పర్యటన

04

జీపీకి తాళం

04

నూతనంగా నిర్మించిన భవనానికి బిల్లులు చెల్లించకపోవడంతో దుగ్గొండి మండలం తొగరాయి గ్రామ మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతి రెడ్డి శుక్రవారం నూతన గ్రామపంచాయతీ భవనానికి తాళం వేసి నిరసన తెలిపాడు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

భూ కబ్జా!

ములుగులో ఓ పార్టీ నేత నిర్వాకం

రూ.కోట్ల విలువ చేసే 32 గుంటలు ఆక్రమణ

- ఒక సర్వే నెంబర్ లో 7, మరోదాంట్లో 25 గుంటలు...
- జిల్లాకేంద్రంలో జాతీయ రహదారికి సమీపంలో దర్జాగా కబ్జా
- అధికారులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి దౌర్జన్యం
- గులాబీ లీడర్లు.. అప్పటి ఎమ్మెల్యేల పేరుచెప్పి బెదిరింపులు
- 2022 నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు..
- ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వేడుకోలు
- సదరు నాయకుడిపై మరికొన్ని భూకబ్జా ఆరోపణలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

ములుగు మండల తాజా మాజీ ఎంపీపీ భర్త, బీఆర్ఎస్ నాయకుడిపై భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో పార్టీ అధికారంలో ఉండటం.. భార్య మండల పరిషత్ అధ్యక్షురాలిగా కొనసాగిన సమయంలో ఎంపీపీ భర్త దౌర్జన్యంగా పేదల భూములు ఆక్రమించినట్లు తెలుస్తోంది. అధికారులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారికి సమీపాన రూ.కోట్ల విలువ చేసే 32 గుంటల వ్యవసాయ భూమిని కబ్జా చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. 60 ఏండ్లపైబడి తాతలు, తండ్రుల నుంచి తాము ఆభూమిలో వ్యవసాయం చేసుకుంటున్నామని, అలాంటి భూమిని దర్జాగా ఆక్రమించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని దౌర్జన్యాన్ని ప్రశ్నిస్తే.. అప్పటి బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేల పేరు చెప్పి తమను భయభ్రాంతులకు గురిచేశాడని వాపోతున్నారు. తమ భూమిని కబ్జాచేసిన ఎంపీపీ భర్తపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని గతంలో అనేకమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితంలేదని పేర్కొంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున తమ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగిందన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని వేడుకుంటున్నారు. లేకపోతే తమ భూమిని ఆక్రమించిన ఎంపీపీ భర్తతోపాటు ఆయనకు సహకరించిన అధికారులపై



ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

ఇదీ జరిగింది..

జిల్లాగా ఏర్పడిన తర్వాత ములుగు పట్టణంతోపాటు జాతీయ రహదారికి సమీపంలో ఉన్న భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఆయా ప్రాంతాల్లో ఎకరం కోటికిపైనే ధర పలుకుతోంది. దీంతో కబ్జాదారులు కొందరు ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేట్ వ్యక్తుల స్థలాలపై కన్నేసి ఆక్రమణలకు పాల్పడతున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ములుగు తాజా మాజీ ఎంపీపీ భర్త, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు తమకు చెందిన వ్యవసాయ భూమిని దర్జాగా కబ్జాచేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారు 60.. 70 ఏండ్లుగా తాతలు తండ్రుల నుంచి వారసత్వంగా సాగు చేసుకుంటున్న భూమిని ఎంపీపీ భర్త అక్రమంగా ఆక్రమించాడని ఆరోపిస్తున్నారు. పట్టాదారులం స్థానికంగా లేకపోవడాన్ని అదునుగా భావించి అధికారం అడ్డుపెట్టుకొని రెవెన్యూశాఖలోని కొందరు అధికారులతో కుమ్మక్కై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని కొల్లగొట్టాడని ఆవేదన చెందుతున్నారు. ఒకరికి చెందిన ఎకరం 24 గుంటల స్థలంలో 7 గుంటలతోపాటు మరొకరికి చెందిన 25 గుంటలు కలిపి మొత్తం 32 గుంటలను తమకు తెలియకుండా 2022లో పట్టా చేయించుకున్నాడని వాపోతున్నారు. అంతటితో ఆగకుండా మరో 9 గుంటల భూమిని కబ్జా చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. దీనిపై అప్పటి నుంచి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచ ◌స్తున్నారు. అంతేగాక అప్పటి ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకుల పేరు చెప్పి తమను భయపెట్టాడని ఆంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో తమ సమస్యను పరిష్కరించాలని, తమ భూమిని ఆక్రమిచిన ఎంపీపీ భర్తపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

చిరస్మరణీయుడు కాళోజీ..

- హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య
- కాళోజీ అంటే.. ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం..
- కుడ చైర్మన్ వెంకటరామిరెడ్డి
- ఘనంగా ప్రజాకవి జయంతి వేడుకలు
- నక్కలగుట్టలోని విగ్రహం వద్ద ప్రముఖుల నివాళులు

అక్షరదర్బార్, హనుమకొండ : కాళోజీ నారాయణరావు రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సెప్టెంబరు 9 సోమవారం కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయం అన్నారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింపచేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషి తరపున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం కాళోజీ అన్నారు. కాళోజీ నారాయణరావు కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

4 వారాల్లో తేల్చండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోండి
- స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి హైకోర్టు నోటీస్
- లేదంటే సుమోటో కేసుగా విచారిస్తామంటూ ఆదేశం..
- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు షాకిచ్చిన న్యాయస్థానం

అక్షరదర్బార్, హైదరాబాద్ : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు హైకోర్టు షాక్ ఇచ్చింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ సెక్రెటరీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సోమవారం హైకోర్టు తీర్పుఇచ్చింది. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే సుమోటో కేసుగా విచారిస్తామన్న హైకోర్టు తేల్చిచెప్పింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

లోతుగా విచారణ..

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ, ఇతరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. గత ఏప్రిల్ 24న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారించింది. బీఆర్ఎస్ తరఫున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద పిటిషన దాఖలు చేయగా, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరొకరు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. నేడు తీర్పును వెలువరిస్తూ పిటిషన్ల విచారణపై షెడ్యూల్ రిలీజ్ చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. నోటీసులు ఎప్పుడు ఇస్తారు, విచారణ ఎప్పుడు జరుపుతారు, ఎప్పటివరకు వాదనలు వినాలి, ఎప్పటిలోగా ప్రొసీడింగ్స్ పూర్తి చేయాలనే విషయాలను ప్రకటించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా షెడ్యూల్ విడుదల చేయకపోతే సుమోటోగా విచారణ జరుపుతామని హైకోర్టు స్పష్టం చేసింది.

కేసముద్రంలో..

పరకాల మున్సిపల్ కార్యాలయంలో..

నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో..

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

అక్షర దర్బార్,కేసముద్రం : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని,రాజకీయ,సామాజిక చైతన్యాల సమహారం,నిజాం అరాచక పాలనకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలమెత్తిన ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో..

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఇంచార్జ్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేష్ కుమార్, శానిటరీ ఇన్ స్పెక్టర్ నాగరాజు, ఆర్ ఐ జూలూరు కావ్య, అకౌంటెంట్ రజిని, సీనియర్ అసిస్టెంట్ కొట్టే భారతి, మేనేజర్ ఎర్రం రమేష్, బిల్ కలెక్టర్లు ఇలాసరపు నరేందర్, చంద్రమోహన్ ,డ్యాగల సురేష్ మాదాసి ప్రవీణ్, రమేష్,అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాలాజీ టెక్నో స్కూల్లో..

అక్షర దర్బార్, నర్సంపేట : కాళోజీ నారాయణరావు వ్యక్తి కాదు మహాశక్తి అని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు . లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్లో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. సమావేశంలో ఉపాధ్యాయులు యాకూబ్ రెడ్డి, రియాజుద్దీన్, క్రాంతి కుమార్, ప్రదీప్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసింది : కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: కాళోజి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కాళోజీ నిరాడంబర జీవితం గడిపారని, గుర్తింపు కావాలని ఏనాడు ఆయన కోరుకోలేదని, జీవితకాలం ఆత్మగౌరవంతో బతికారని, అన్యాయాన్ని ఎదిరించి నిజాం వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమమే ఊపిరిగా బతికిన మహాకవి

అక్షర దర్బార్, పరకాల : ఉద్యమమే ఊపిరిగా బతికిన మహామనిషి, ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా నడికూడ ఎంపీడీవో శ్రీనివాస్ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోవిందు నవీన్ కుమార్, మహమ్మద్ ఆసిఫ్,సాగర్,రాధిక, స్వప్న, ప్రకాశ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

పరకాల మున్సిపల్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ భాషను ప్రపంచానికి చాటి చెప్పిన కవి కాళోజీ

అక్షర దర్బార్,మహాదేవపూర్: తెలంగాణ భాష యాసను ప్రపంచానికి తెలియజెప్పిన గొప్ప కవి కాలోజి నారాయణ రావు అని మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్ అన్నారు. సోమవారం కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాళోజీ కవితల్లో గేయాల్లో తెలంగాణ భాష యాస ఉట్టిపడేదని తెలంగాణ భాష యాసను ప్రపంచానికి చాటి చెప్పిన ప్రజాకవి అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు అబ్దుల్ గని, సదాశివ్, సమ్మయ్య, సదానందం, సంధ్య, శ్వేత, రమాదేవి, శైలజ, పిన్నయ్య, పోశయ్య పాల్గొన్నారు.

లక్నేపల్లి బాలాజీ లో టెక్నో స్కూల్లో..

నివాలులర్పిస్తున్న భూపాలపల్లి కలెక్టర్, అధికారులు

నడికూడ ఎంపీడీవో కార్యాలయంలో..

మహదేవపూర్ లో..

సీఎంకు కృతజ్ఞతలు

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

అక్షర దర్బార్ గీసుగొండ : పారా ఒలంపిక్స్ లో కాంస్యం గెలుచుకున్న దీప్తి జీవాంజికి రూ. కోటి నగదుతో పాటు, గ్రూప్–2 ఉద్యోగం, 500 గజాల ఇంటి స్థలం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గీసుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో క్రీడాకారులకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు.

అన్నదానంలో పాల్గొన్న సీఐ, కౌన్సిలర్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా సోమవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పరకాల సీఐ క్రాంతి కుమార్, 9 వార్డ్ కౌన్సిలర్ పూర్ణ చారి పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్కటీ రమేష్, భిక్షపతి, రామ చందర్, వీరయ్య, నరేందర్, శ్రీరాములు, డాక్టర్ నవీన్, పాపిరెడ్డి, రాజేందర్, రమేష్, రాజు, ప్రభాకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ..

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి నస్పూరి నాగరాజు కుటుంబాన్ని, మంథని ఎంకయ్య, పోటు రాజిరెడ్డి కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, డైరెక్టర్ సగ్గెం రమేష్, జంపయ్య, కోట రాజబాబు, చంద్రమోహన్, చిగురు సది, గట్టయ్య, చంద్రగిరి అశోక్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

గణపతి పూజలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

అక్షర దర్బార్, పరకాల : గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో సోమవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ప్రత్యేక పూజలు చేశారు. ఆదిదేవుడు గణపతి ఆశీస్సులు పరకాల ప్రాంత ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అక్షర దర్బార్, నెక్కొండ : పట్టణానికి చెందిన కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మృతిచెందగా సోమవారం పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనవెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, నాయకులు కెవి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి, పాపిరెడ్డి, మెరుగు విజయ్, కొల్లి రామచంద్రారెడ్డి, ఎండీ అన్వర్ పాషా, సింగం ప్రశాంత్ ఉన్నారు.

మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రాజేందర్ రెడ్డి

టీపీసీసీ అధ్యక్షుడికి నాయిని శుభాకాంక్షలు

అక్షరదర్బార్, హనుమకొండ: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం హైదరాబాద్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు, ఏఐసీసీ ఎస్ వీ డిపార్ట్మెంట్ నేషనల్ డెలిగేట్స్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆనంద్

సీఎంను కలిసిన ఆనంద్

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు

జర్నలిస్టు శేఖర్ మరణం పట్ల ఎర్రబెల్లి తీవ్ర దిగ్భ్రాంతి

అక్షర దర్బార్,తొర్రూరు/ పెద్దవంగర: మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన టీవీ5 రిపోర్టర్, టీయూడబ్ల్యూజే ఐజేయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హుటాహుటిన చిన్నవంగర గ్రామానికి చేరుకుని శేఖర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. చిన్న వయసులో శేఖర్ అకాల మరణం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, శేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

బీఆర్ఎస్‌వి శవ రాజకీయాలు

- రైతుల పేరుతో బీఆర్ఎస్ రాజకీయం
- వరద బాధితులకు అండగా కాంగ్రెస్
- ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అక్షర దర్బార్,కాటారం : ప్రకృతి విపత్తులతో చనిపోయిన కొంతమందిని అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ శవరాజకీయాలకు పాల్పడుతోందని తెలంగాణ ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు విమర్శించారు. సోమవారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో మంత్రి పర్యటించారు. ముందుగా ఇటీవల పలు కారణాలతో దాసరి రాంచందర్, ముల్కల సమ్మక్క, ముల్కల మహేశ్, తెప్పెల బాల్ రెడ్డి, పోటు సమ్మిరెడ్డి మృతిచెందగా వారి కుటుంబాలను శ్రీధర్ బాబు పరామర్శించారు.

మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వర్షంలోనూ ఐటీ మినిస్టర్ పర్యటన

ఓ వైపు ఉదయం నుంచి ఎడతెరపీ లేని వర్షాన్ని సైతం పట్టించుకోకుండా ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సుడిగాలి పర్యటన చేశారు. వర్షంలోనే గంగారం మోడల్ స్కూల్ ను తనిఖీ చేయగా అధికారులు పరుగులు పెట్టారు. గంగారం మోడల్ స్కూల్లో కలియ తిరుగుతూ తరగతి గదులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథక పనుల వివరాల గూర్చి ఆరా తీశారు. పాఠశాలలో ఏమైనా సమస్యలున్నాయంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులతో మినిస్టర్ ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల పట్ల బీఆర్ఎస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తోందని దుయ్యబట్టారు. బ్యాంకుల్లో ఏర్పడిన సమస్యలను ఆసరాగా తీసుకుంటున్న ప్రతిపక్షాలు శవ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రకృతి విపత్తులు ఏర్పడితే దాన్ని కూడా రాజకీయాలు చేయడం విడ్డూరమన్నారు. వరద ప్రభావంతో ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టాలు జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరదలు సంబంధించిప్పుడూ పంట, ఆస్తి, ప్రాణ నష్టాలు జరిగినా పట్టించుకున్న పాపాన పోలేదని కనీసం నష్టపరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రకృతి వైపరిత్యాలను ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని పంట నష్టంపై జిల్లా అధికారులు అప్రమత్తంగానే ఉన్నారని వెల్లడించారు. కార్యక్రమాల్లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్సింగ్, ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసీల్దార్ నాగరాజు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు తెప్పెల దేవేందర్ రెడ్డి , నీలాల సమ్మయ్య పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి మంత్రి దుద్దిళ్ల పరామర్శ..

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ అనారోగ్యంతో భూపాలపల్లిలోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి వైద్యులకు సూచించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ..

కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ గుడాల కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ వామన్ రావు, మాజీ ఎంపీపీ రాణి బాయి ఉన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్

గ్రామ పంచాయతీ భవనానికి తాళం

బిల్లులు రాకపోవడంతో తాళం వేసిన మాజీ సర్పంచ్

అక్షర దర్బార్, దుగ్గొండి: బిల్లులు చెల్లించకపోవడంతో ఓ గ్రామ మాజీ సర్పంచ్ నూతన గ్రామపంచాయతీ భవనానికి తాళం వేసిన ఘటన మండలంలోని తొగర్రాయి గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని తొగర్రాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి బిల్లులు రాకపోవడంతో సదరు గుత్తేదారు మాజీ గ్రామ సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి భవనానికి తాళం వేసి నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి అప్పులు తెచ్చి సకాలంలో బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేశానని, కానీ నేటికీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో తనకు ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం:ఎంపీడీవో అరుంధతి

మండలంలోని తొగరాయి గ్రామపంచాయతీకి తాళం వేసిన సమాచారంతో దుగ్గొండి ఎంపీడీవో పలువురు అధికారులతో కలిసి గ్రామపంచాయతీకి చేరుకుని వెంటనే బిల్లులు ఇప్పిస్తామని తాళం తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు సర్పంచ్ వినతిపత్రం అందజేశారు.

జాటోత్ హరీష్ నాయక్ దాతృత్వం

- వరద బాధితులకు 25 క్వింటాళ్ల బియ్యం అందజేత
- అభినందించిన తహసీల్దార్

అక్షర దర్బార్, కేసముద్రం: ఆపదలో ఉన్న సాటి మనుషులకు ఆపన్న హస్తం అందించడమే మానవత్వానికి అర్థమని అది కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ హరీష్ నాయక్ నిరూపిస్తున్నారని తహసీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్ అన్నారు. వరద బాధితులకు జాటోత్ హరీష్ నాయక్ సుమారు 25 క్వింటాళ్ల బియ్యాన్ని 150 కుటుంబాలకు స్థానిక ఎమ్మార్వో, ఎస్సై చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాటోత్ హరీష్ నాయక్ వరద బాధితులకు అండగా ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, తరాల వెంకన్న, పోలెపాక నాగరాజు, బద్యా, మదార్, మంగిలాల్,చారి, అశోక్, బాలు, దేవేందర్, సుమన్, అనిల్, పద్మ, స్వరూప, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న హరీష్ నాయక్

'మేడిగడ్డ' ప్రాజెక్టును పరిశీలించిన అధికారులు

అక్షర దర్బార్,మహదేవపూర్ : భారీ వర్షాల దృష్ట్యా మేడిగడ్డ బ్యారేజీని అధికారు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మేడిగడ్డ వద్ద, పెద్దంపేట బ్రిడ్జి వద్ద వరద పరిస్థితి ని పరిశీలించామని లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చేపల వేటకు, పశువుల కాపర్లు గోదావరి నది వైపు వెళ్లకూడదని ఆయా గ్రామాల్లో చాటింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అధికారులు ఉన్నారు.

- రూ.7.40 కోట్లతో హనుమకొండలో నయీంనగర్ వద్ద నాలాపై నిర్మాణం
- నిర్దేశిత గడువు 16 నెలలు.. కేవలం ఆరు నెలల్లోనే పూర్తి
- 25.50 మీటర్ల వెడల్పు, 32 మీటర్ల వెడల్పుతో వంతెన
- రూ.25 లక్షలతో బ్రిడ్జిపై వర్టికల్ గార్డెన్
- వంతెన మీదుగా రాకపోకలు షురూ... జనం హర్షం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక చొరవ

హ్యాట్సాఫ్

నయీంనగర్ బ్రిడ్జి కంప్లీట్!

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులు, వంతెనలు, రోడ్లు, ఇతర నిర్మాణ పనుల్లో మెజార్టీ వర్క్స్ నిర్దేశిత గడువులోపు పూర్తి కావు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి స్పెషల్ ఫోకస్ పెట్టిన పనుల్లో కొన్ని మాత్రం అగ్రిమెంట్ గడువులోపు పూర్తి కాగలవు. కానీ, నిర్దేశిత గడువులోపు... అదీ వన్ థర్డ్ అంటే మూడో వంతు సమయంలోనే హనుమకొండ లోని నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావడం విశేషం. నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం గడువు 18 నెలలు ఇస్తే కేవలం ఆరు నెలల్లోనే ఈ వంతెన నిర్మాణం పూర్తి కావడం రికార్డుగా చెప్పవచ్చు. అనూహ్య రీతిలో నిర్మాణం పూర్తి చేసుకున్న నయీంన గర్ వంతెన మీదుగా సోమవారం నుంచి రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో కొద్ది నెలల నుంచి హనుమకొండలో నయీంనగర్ వంతెన మీదుగా రాక పోకలు నిలిచిపోవటం వల్ల ఇబ్బంది పడ్డ ప్రయాణికులు హమ్మయ్య... అంటూ ప్రస్తుతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఓ దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని మురిసిపోతున్నారు.

32 మీటర్ల పొడవు..

నయీంనగర్ నాలాపై హై లెవెల్ వంతెనను 25.50 మీటర్ల వెడల్పు, 32 మీటర్ల పొడవుతో నిర్మించారు. మధ్యలో మీటరున్నర వెడల్పు డివైడర్ ఉండగా రెండువైపులా 12 మీటర్ల వెడల్పు రహదారి ఉంది. రెండు వైపులా వంతెన చివరన మీటరున్నర వెడల్పుతో ఫుట్ పాతులను నిర్మించారు. నగరంలోని అలంకార్ బ్రిడ్జి మాదిరిగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరే షన్ అధికారులు రూ.25 లక్షలు వెచ్చించి నయీంనగర్ వంతెనకు ఇరువైపులా బ్యూటీఫికే షన్ కోసం వర్టికల్ గార్డెన్ పనులు చేపట్టారు. దీంతో ఈ బ్రిడ్జి సుందరంగా తయారైంది. పనులు మొదలైనప్పటి నుంచి... ఎప్పుడు పూర్తయ్యేనా అని చర్చించుకున్న ఇతర జిల్లాల ప్రజలు, స్థానికులు, వ్యాపారులు ఊహించని రీతిలో ఆరు నెలల్లోనే... అదీ వర్షాకాలంలోనే వంతెన పూర్తి కావడం, రాకపోకలు ప్రారంభం కావడంతో సంబరపడుతున్నారు.

రూ.7.40 కోట్లతో..

హనుమకొండలో పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో గల నయీంనగర్ వద్ద నాలా ఉంది. దీనిపై గతంలో నిర్మించిన వంతెన ఇరుకుగా ఉండటం, వర్షాకాలంలో నాలాలో వరద నీరు నయీంనగర్ వంతెన మీదుగా ప్రవహించడం వల్ల రాకపోకలు రాకపోకలకు ఆటంకం కలిగేది. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నయీంనగర్ నాలాపై హై లెవెల్ వంతెన నిర్మించాలనే ప్రతిపాదన చాలా ఏళ్ల నుంచి కాగితాలకే పరిమితమైంది. ఇక్కడ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం గత ప్రభుత్వాలు చేసిన ప్రణాళికలు ఆచరణలోకి రాలేదు. చివరకు ప్రభుత్వం స్మార్ట్ సిటీ నిదమధుల నుంచి నయీంనగర్ వద్ద నాలా పై హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం రూ.7.40 కోట్లు కేటాయించింది. నేషనల్ హైవే (ఎన్ హెచ్) అధికారు లు టెండర్ల ప్రక్రియ నిర్వహించారు. నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కాంట్రాక్టర్ కు 18 నెలల గడువు ఇచ్చింది. గత మార్చిలో అగ్రిమెంట్ చేసుకొని ఏప్రిల్ లో పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఈ హై లెవెల్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేశాడు. ఇందులో స్థానిక ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. వంతెన పనులు ప్రారంభించడం నుంచి మొదలుకొని పూర్తి అయ్యేవరకు ఆయన సంబంధిత అధి కా రులతో కలిసి ప లుమార్లు పనుల పురోగతిపై సమీక్షలు నిర్వ హించడమే కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల ను పరుగెత్తించారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 9న ఈ బ్రిడ్జిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే నాయిని ప్రకటించగా కొన్ని కారణాలవల్ల సీఎం పర్యటన వాయిదా పడింది.

జేవీవీ మహబూబాబాద్ కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా సాహితీ శ్రీనివాస్
- ప్రధాన కార్యదర్శిగా చొప్పరి శ్రీనివాస్
- కోశాధికారిగా ఇమ్మడి సునీత ఏకగ్రీవంగా ఎన్నిక

సాహితీ శ్రీనివాస్ అధ్యక్షులు

చొప్పరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి

ఇమ్మడి సునీత కోశాధికారి

అక్షరదర్బార్, మహబూబాబాద్ : జన విజ్ఞాన వేదిక (జేవీవీ) జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. రాష్ట్ర బాధ్యులు, ఎన్ఐటీ పూర్వ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మహబూబా బాద్ జిల్లా అధ్యక్షుడిగా కనుమర్లపూడి సాహితీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చొప్పరి శ్రీనివాస్, కోశాధి కారిగా ఇమ్మడి సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బి నెహ్రూ రాథోడ్, డాక్టర్ బీ అనిల్ గుప్తా, డాక్టర్ కాలేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షు లుగా చిర్ర ఏకాంతంగౌడ్, ప్రతాపనీ మంగపతి రావు, మైసూర్ నాగయ్య, నాగన బోయిన స్వప్న, రాచకట్ల రవి, వై కృష్ణప్రసాద్, కార్యదర్శులుగా ఆర్వీ ప్రసాదరావు, రాయపల్లి యాకయ్య, కొండం వసుంధర్, సామ మల్లారెడ్డి, పీ సాంబయ్య, శేషు ఎన్నికయ్యారు. అదేవి ధంగా విద్య కన్వీనర్‌గా తడకమల్ల బ్రహ్మం, ఆరోగ్యం కన్వీనర్‌గా తేలుకుంట్ల సునీత, శాస్త్ర ప్రచార రంగం కన్వీనర్‌గా లింగంపల్లి దయానంద్, పర్యావరణం కన్వీనర్ జంపాల యాకయ్య, సమతా కన్వీనర్ ఎర్రంరెడ్డి ఉమాదేవి, సాంస్కృతిక కన్వీనర్ జక్కి నాగేశ్వర్, చెకుముకి అండ్ పబ్లికేషన్స్ కన్వీనర్ ఆగుర్తి సురేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ నాగన్నబోయిన బాలాజీ, సోషల్ జస్టిస్ కన్వీనర్ కల్లెం వెంకట్ రెడ్డి, ఆడిట్ కన్వీనర్లుగా పరమాత్మచారి, తుమ్మనపల్లి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులుగా టీవీ రామనర్సయ్య, లింగాల ప్రవీణ్, గనే యాదగిరి, భవాని, సుభాన్, రాచకొండ రామచంద్రయ్య ,డాంగయ్య , జనార్ధనచారి, జె చక్రధర్ ఎన్నికయ్యారు.

ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్..

- శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్న చరిత్ర వాళ్లది..
- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్
- హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత నిర్ణయమంటూ వ్యాఖ్య

అక్షరదర్బార్, హన్మకొండ: పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కులేదని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అసలు ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని మండిపడ్డారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో సోమవారం హనుమకొండ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. వివిధ పార్టీల శాసన సభా పక్షాలను విలీనం చేసుకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని, రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇదే అంశంపై గతంలో భిన్నమైన తీర్పులిచ్చా యని పేర్కొన్న కడియం, గందరగోళానికి తెరదించి రాజ్యాంగ ధర్మాసనం పూర్తిగా సమీక్షించి తీర్పునిస్తే ప్రజాస్వామ్యం పరిరక్షించినట్లవుతుందన్నదని అభిప్రాయ పడ్డారు. హైకోర్టు తీర్పుపై తొందర పడక్కరలేదని ఇంకా డివిజన్ బెంచ్ ఉందని, అత్యున్నతమైన సుప్రీంకోర్టు ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ నేతలు, న్యాయ నిపుణు లతో చర్చించి తీర్పును పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

వరద బాధితులకు ఎమ్మెల్యే నాగరాజు విరాళం

- నెల వేతనం రూ.2.75 లక్షలు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వరదల బాధితులను తన వంతుగా ఆదుకోవడానికి వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఒక నెల వేతనం విరాళంగా ఇచ్చేందుకు నిర్ణయిం చారు. కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు తన వంతు సహాయంగా నెల వేతనం రూ.2.75 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని కేఆర్ తెలిపారు.